పారిశుధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దు

పరకాల, జనవరి 12 : పారిశుధ్య నిర్వహణను నిర్లక్ష్యం చేయొద్దని 13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఆదివారం పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

దూషించిన వ్యక్తిపై కేసు

హసన్‌పర్తి, జనవరి 12 : అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఎస్సై దేవేందర్ కథనం ప్రకారం.. జయగిరికి చెందిన పంజాల సాంబరాజుపై ఇదే గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటేశ్ అసభ్యకరమైన పదజాలంతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీంతో ఆదివారం బాధితుడు సాంబరాజు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా వెంకటేశ్‌పై కేసు నమోదు చేస్తినట్లు ఎస్సై తెలిపారు.

IN THE COURT OF THE HONORABLE ADDL JUNIOR CIVIL JUDGE AT: JANGAON

O.S NO 44 OF 2024

Between:
Sama Vishwanath ...Plaintiff
AND
Ganji Janardhan Reddy ...Defendant

To,
Ganji Janardhan Reddy, S/o Late Ram Reddy, Age:45 years, Occ: Business, R/o H.No. 1-7-1005, Advocates Colony, Hanamkonda, Warangal Dist, & Flat NO.502, Abhaya residency, 1-7-752, Shanthi Nagar, Subedari, Hanamkonda. T- State.

NOTICE

Please take notice that the above named plaintiff have filed the above sult against you for recovery of money, the Hon'ble court Issued summon to your above mentioned residential address, but the same has returned with the endorsement no such person, due to that the said summons were returned and un served to you, the above sult is posted for your appearance In the above said court on 13-02-2025 by 10:30 a.m. In person or by an advocate. If you failed to attend to the sald court on the sald date, the matter will be heard and determined ex-parte.

(By the order of the Hon'ble court)
Sd/- **D. Hariprasad Yadav**
Advocate, Jangaon Town & Dist
Cell No. 9849062129

యువతకు వివేకానందుడు ఆదర్శం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్
- జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

హనుమకొండ : వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న వినయ్ భాస్కర్

హనుమకొండ, జనవరి 12 : యువతకు వివేకానందుడు ఆదర్శమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్‌ను మార్చేది యువతేనని చెప్పారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని శక్తి భారత దేశానికి ఉందని, అది ఈ దేశ యువతే అని అన్నారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రపంచ దేశాలకు దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. మన సంస్కృతీసంప్రదాయాలు, హైందవ ధర్మం, విలువలను వ్యాప్తి చేసిన వారు వివేకానంద అని తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేశ్, నాయకులు రవీందర్‌రావు, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంతాచారి, వీరస్వామి, పోలపల్లి రామ్మూర్తి, రఘు, పానుగంటి శ్రీధర్, రఘు పాల్గొన్నారు. అలాగే మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మోటె చిరంజీవి ఆధ్వర్యంలో దాస్యం నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు.

నమస్తే నెట్‌వర్క్ : గ్రేటర్ 5వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాలనీ కమిటీ సభ్యులు మొట్ల మనోహర్, వలస సారంగం, వలుస సదానందం, తడుక శ్రీకాంత్, సిరిమల్లె ప్రవీణ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, రవికిరణ్, రుషి, వినోద్, ప్రదీప్ పాల్గొన్నారు. ఆత్మకూరు పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ తీశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెసరు విజయ్ చందర్‌రెడ్డి ఆత్మకూరు, దామెరలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నాయకులు గురిజాల శ్రీరామిరెడ్డి, ముత్యాల శ్రీనివాస్, వంగాల బుచ్చిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి, మండలాధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో వివేకానంద చిత్రపటానికి బీజేపీ మండలాధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు ముషికె వెంకటేశ్, జనగాని కిష్టయ్య, ఎర్రోళ్ల రాజు, కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, అల్లి కుమార్, ఠాకూర్ శ్యాం సింగ్, ఎడ్ల రఘోత్తంరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. హసన్‌పర్తిలో హోప్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు వెలగందుల ముక్తీశ్వర్ వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్పొరేటర్ శివకుమార్, సంపత్ పాల్గొన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో నడికూడ నుంచి రాయపర్తిలోని వివేకానందుడి విగ్రహం వరకు బైక్ ర్యాలీ తీశారు.

పరకాలలోని బీజేపీ కార్యాలయంలో 21వ వార్డు కౌన్సిలర్ ఆర్‌పీ జయంత్‌లాల్ వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణాధ్యక్షుడు గాజున నిరంజన్, నాయకులు బెజ్జెంకి పూర్ణాచారి, ఎర్రం రామన్న, మార్త భిక్షపతి పాల్గొన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా ఏబీవీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల నుంచి పాపయ్యపేట చమన్ వరకు జాతీయ యువజన దినోత్సవ ర్యాలీ తీశారు. ట్రాఫిక్ సీఐ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కొడిమ్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. కాజీపేటలోని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి జాల మహేశ్, జోనల్ యువజన విభాగం కార్యదర్శి పాక రాజ్‌కుమార్, లోకో రన్నింగ్ బ్రాంచ్ చైర్మన్ రవి, కార్మిక నేతలు మాధవరావు, యాకూబ్, గుప్తా పాల్గొన్నారు.

పరకాల : వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

హనుమకొండ చౌరస్తా : వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నడికూడ : స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



బాధిత కుటుంబాలకు పరామర్శ

పెంచికలపేటలో మృతుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు, జనవరి 12 : మండలంలోని పెంచికలపేట గ్రామానికి చెందిన జిల్లపల్లి అచ్చాలు, ఆత్మకూరు గ్రామానికి చెందిన భాషబోయిన రవి ఇటీవల మృతి చెందారు. కాగా, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యూశాయంపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

న్యూశాయంపేట, జనవరి 12 : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని న్యూశాయంపేట దోనగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో రూ.54లక్షలతో అంతర్గత రోడ్లు, సైడు కాల్వలు, ఆలయం చుట్టూ గిరి ప్రదక్షిణ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి గోశాలను ప్రారంభించారు. కాగా, కాకతీయ ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ నాయకుడు బాబురావు నేతృత్వంలో ఈఎస్ఐ ఆస్పత్రిలో ఆధునిక వసతులు, కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ మామిండ్ల రాజు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఐనవోలు బహ్మోత్సవాలు ప్రారంభం

తొలిరోజు ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు

ఐనవోలు మల్లన్న ఆలయ గోపురానికి కాషాయ జెండా కడుతున్న అర్చకుడు

ఐనవోలు, జనవరి 12 : ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ధ్వజారోహణంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, అర్చక బృందం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు, అర్చకులు, ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు కాషాయ రంగు పతాకంతో ఆలయా చుట్టూ ప్రదక్షిణలు చేసి క్షేత్ర పాలకుడు ఆంజనేయస్వామి ఆలయానికి అనంతరం దేవాలయం గోపురానికి జెండాలను కట్టి జాతర ప్రారంభమైనట్లు ప్రకటించారు. కాగా, ధ్వజారోహణ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు హాజరయ్యారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయ ఆవరణంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వివిధ ఉద్యోగుల శిబిరాలు, తాత్కాలిక బస్టాండ్‌ను ప్రారంభించారు.

పోలీసులకు సూచనలు చేస్తున్న ఈస్ట్‌జోన్ డీసీసీ రవీందర్

భక్తులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్

ఐనవోలు : ఐనవోలు మల్లికార్జునస్వామి జాతర బ్రహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుకుండా పోలీసు బందోబస్తు నిర్వహించాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్‌లో ఆయన మాట్లాడుతూ.. మల్లన్న జాతరలో మొత్తం 348మంది విధులు నిర్వర్తిస్తారని, ఇందులో 8మంది సీఐలు, 27 మంది ఎస్సైలు, 313 మంది సిబ్బందితో ఉన్నారని తెలిపారు. ఆలయ ఆవరణలోకి ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు ప్రైవేట్ వాహనాలను అనుమతించమన్నారు. కార్యక్రమంలో మామునూరు ఏసీపీ తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

డప్పులతో దండోరా వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వర్గీకరణ అమలుకు మాదిగలంతా ఏకం కావాలి

ఎల్కతుర్తి, జనవరి 12 : వర్గీకరణ అమలుకు మాదిగలంతా ఏకం కావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో వాడవాడలా తిరుగుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో లక్ష డప్పులతో జరగబోయే సభను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఈర రమేశ్, నాయకులు బొంకూరి కార్తీక్, అనిల్, వినోద్, ఆనంద్, ప్రశాంత్, బొంకూరి కొమురయ్య, అడ్డూరి కొమురయ్య పాల్గొన్నారు.

లక్కమారి కాపు మండల అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

ఆత్మకూరు, జనవరి 12 : అక్కంపేట గ్రామానికి చెందిన పెండ్లి రాజ్‌కుమార్‌ను లక్కమారి కాపు మండల కమిటీ అధ్యక్షుడిగా ఆదివారం ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుమల నర్సిరెడ్డి ప్రకటించారు. అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద లక్కమారి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. గౌరవాధ్యక్షుడిగా చెంచు ప్రభాకర్, ఉపాధ్యక్షుడిగా పెండ్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా గోనె రాజు, సహాయ కార్యదర్శిగా ఎరుకల సుమన్, కోశాధికారిగా కడుదల రాజేందర్, సభ్యులుగా పెంతల రవి, ఎరుకల విజేందర్, చెంచు అనిల్, మసుకు శ్రీనాథ్, గోనె మధుకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి గోనె రవి, జిల్లా అధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూస రవీందర్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కుల సంఘం నాయకులు

ఐనవోలు జాతరకు తరలిన బల్దియా కార్మికులు

వరంగల్, జనవరి 12 : ఐనవోలు మల్లికార్జునసామి జాతరలో పారిశుధ్య సేవలు అందించేందుకు బల్దియా కార్మికులు తరలివెళ్లారు. ఆదివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఎంహెచ్‌వో రాజేశ్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.

కమలాపూర్‌లో రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న సీఐ హరికృష్ణ

కమలాపూర్, జనవరి 12 : మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రగతి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సీఐ హరికృష్ణ ఆదివారం ప్రారంభించారు. స్వామి వివేకానంద జయం తి సందర్భంగా 50మందికి పైగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వరుణ్ మాధవ్, ప్రియాంక, యూత్ అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, పబ్బు అశోక్ పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

26న 'రైతు భరోసా' అందిస్తాం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, జనవరి 12 : ఈ నెల 26న రైతు భరోసా పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని గోవిందాపూర్ గ్రామంలో ఆదివారం మంచి నీటి బావి వద్ద రూ.2.20 లక్షలతో ఏర్పాటు చేసిన మోటర్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు రూ.7లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఫణిచంద్ర, కనీస వేతన బోర్డు సభ్యుడు బాసాని చంద్రప్రకాశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవీందర్, పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చల్లా చక్రపాణి, దూదిపాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కొత్తకొండ జాతరకు ప్రత్యేక బస్సులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు ప్రత్యేకంగా అదనపు బస్సు సర్వీసులను నడపనున్నట్లు వరంగల్-1 డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఆదివారం కొత్తకొండ జాతరలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. హనుమకొండ, హసన్‌పర్తి, ముల్కనూరు మీదుగా కొత్తకొండకు బస్సులు నడుస్తాయని తెలిపారు. 13 నుంచి 16వ తేదీ వరకు ఈ సర్వీసులు నడుస్తాయని, పెద్దలకు రూ.60, చిన్నారులకు రూ.30 టికెట్ ధర నిర్ణయించినట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జనవరి 12 : హనుమకొండ టౌన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆపరేషన్స్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ హైవే రోడ్డు వైడింగ్ పనుల నేపథ్యంలో యాదవనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల ఎక్స్ రోడ్డు, ఆర్‌కే హోటల్ ఏరియాల్లో మధ్యాహ్నం 12 నుంచి 2గంటల వరకు వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

ఆయిల్‌పామ్ తోట దహనంపై పోలీసులకు ఫిర్యాదు

దహనమైన ఆయిల్‌పామ్ తోట

శాయంపేట, జనవరి 12 : మండలంలోని ప్రగతిసింగారంలో తాను సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటను దహనం చేశారని మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రగతిసింగారం పరిధిలో మూడేళ్ల క్రితం ఆయిల్‌పామ్ తోట సాగు చేసినట్లు చెప్పారు. తోట ప్రస్తుతం పంట దశలో ఉన్నదని, శ్రీనివాస్ తోటను ధ్వంసం చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. 20 గుంటల భూమిలోని ఆయిల్‌పామ్ చెట్లతో పాటు అందులోని డ్రిప్ పైపులు, గేట్ వాల్స్ కాలిపోయాయని, రూ.2లక్షల నష్టం జరిగిందని, అతడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

'రియల్టర్ల కోసమే జూపార్కు తరలింపు'

వరంగల్, జనవరి 12 : రియల్టర్లకు జూ పార్కు స్థలాన్ని కట్టబెట్టడం కోసం నగరం నుంచి జూ పార్కును తరలిస్తామని మంత్రి కొండా సురేఖ ప్రకటించారని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మంత్రి ప్రకటనపై స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జూపార్కు ఎదురుగా ఉన్న సైన్స్ సెంటర్ స్థలంపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులు, ఇప్పుడు జూపార్కు తరలింపులో మరో కుట్ర ఉందని ఆమె మండిపడ్డారు.

సమాజ సేవలో ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్

నగదు అవార్డు అందుకుంటున్న శ్రీధర్‌రావు

హనుమకొండ, జనవరి 12 : సమాజ సేవలో ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ముందుంటుందని అధ్యక్షుడు పేరుకారి శ్రీధర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం బాలసముద్రంలోని ఏకశిల పార్కులో జరిగిన కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 303 ఆధ్వర్యంలో శ్రీధర్‌రావు అవార్డు అందుకున్నారు. గత సంవత్సరం ఓరుగల్లు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన సామాజిక సేవలను గుర్తించి నగదు బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వచ్చిమట్ల ఎల్లాగౌడ్, తడుక కుమారస్వామి, దేశం లక్ష్మీనారాయణ, జంగా గోపాల్ రెడ్డి, విరాకుల భారతి, అంకం సదానందం, రవికుమార్ పాల్గొన్నారు.

భిక్షపతికి నేషనల్ ప్రీమియర్ అవార్డు

అవార్డు అందుకుంటున్న భిక్షపతి

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : హైదరాబాద్ బొగ్గుల కుంట తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సంగీత దర్శకుడు హనుమకొండ భిక్షపతి నేషనల్ ప్రీ మియం అవార్డు-25 అందు కున్నారు. సమాజాన్ని మేల్కొలిపే పాటలు, భక్తి, జానపదాలు, బతుకమ్మ, సంక్రాంతి, శివుడి పాటలకు సంగీతం సమకూర్చినందుకు అవార్డుకు ఎంపిక చేశారు. హైకోర్టు జడ్జి చంద్రకుమార్ భిక్షపతికి ఈ అవార్డు అందజేశారు.

మాందారిపేట శివారులో పులి అడుగుజాడలు?

పొలాల్లో గుర్తించిన అడుగులు ఇవే

శాయంపేట, జనవరి 12 : మండలంలోని మాందారిపేట గ్రామ శివారులో పులి తిరుగుతున్నట్లు ప్రచారం జరిగింది. పొలాల్లో పులి అడుగులు చూసినట్లు రైతులు తెలిపారు. ఇటీవల నల్లబెల్లి, ములుగు ఏరియాలో పులి సంచరిస్తున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో మాందారిపేట శివారులో పులి సంచిరించినట్లు కొందరు రైతులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవ్వగా, ఫారెస్టు డిప్యూటీ రేంజ్ అధికారి మైసయ్య ఘటన స్థలానికి వచ్చి అడుగులను పరిశీలించారు. అయితే అవి పులి అడుగులు కాదని, జంగపిల్లివి కావొచ్చని చెప్పారు. పులి అయినా మరేదైనా వణ్యప్రాణులు సంచరిస్తున్నట్లు చూస్తే సమాచారం ఇవ్వాలన్నారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు సునీల్ ఉన్నారు.

క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ బహూకరణ

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు కోచ్ మహ్మద్ అఫ్జల్ అధ్యక్షతన వరంగల్ క్రికెటర్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి మారినేని ఉదయభానురావు టీషర్ట్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బండారి ప్రభాకర్, మట్టెడ కుమారస్వామి, దండ్రె రమేశ్, అథ్లెటిక్స్ కోచ్ శ్రీమన్నారాయణ, ఖోఖో అసోసియేషన్ సభ్యుడు విజయ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

శాయంపేట, జనవరి 12 : విద్యుదాఘాతంతో ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని పత్తిపాక గ్రామంలో జరిగింది. ఎస్సై జక్కుల పరమేశ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మాదం కొమురయ్య(51) పిన్నింటి కిషన్‌రెడ్డి వద్ద వ్యవసాయ పాలేరుగా 18 ఏండ్లుగా పని చేస్తున్నాడు. ఈ నెల 11న కొమురయ్య బావి వద్ద కరెంటు మోటరు ఆన్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్‌కు గురై కింద పడిపోయాడు. వెంటనే కిషన్‌రెడ్డి, మరికొందరు ఆస్పత్రికి తరలిస్తుండగా కొమురయ్య మృతి చెందాడు. మృతుడి భార్య కొమురమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

హనుమకొండ చౌరస్తా, జనవరి 12 : బత్తుల రాహుల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం 4వ డివిజన్‌లోని జ్యోతిబసునగర్ కాలనీలోని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బత్తుల రమేశ్‌బాబు మాట్లాడుతూ.. జ్యోతిబసునగర్, యాదవనగర్ పెట్రోల్ బంకు సమీపంలోని చిరువ్యాపారుల కుటుంబాలకు 900 దుప్పట్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ బత్తుల సరిత, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం బాధ్యులు శ్రీధర్ యాదవ్, సమ్మన్న, రమేశ్ పాల్గొన్నారు.